నవభూమి
హైదరాబాద్
24 మార్చి ,2025 సోమవారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in

# ఎక్కని గుడి లేదు..
# మొక్కని దేవుడు లేదు

- ఆడని అబద్ధం లేదు.. ఒకటా రెండా.. అక్షరాల 420 అబద్ధపు హామీలు...
- గంగలో కలిపేసిన కాంగ్రెస్ వాగ్దానాలు
- పెట్టెలో ఓట్లు పడ్డాయ్- జేబులో నోట్లు పడ్డాయ్- ఢిల్లీకి మూటలు ముట్టాయ్
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్ 23 మార్చి (నవభూమి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "ఎక్కని గుడి లేదు- మొక్కని దేవుడు లేదు.. చేయని శపథం లేదు-ఆడని అబద్ధం లేదు.. ఒకటా రెండా.. అక్షరాల 420 అబద్ధపు హామీలు... నిండు శాసన సభ సాక్షిగా తెలంగాణ రైతన్న గుండెలపై గునపం దింపిన ఇందిరమ్మ రాజ్యం చట్టసభల సాక్షిగా వరంగల్ డిక్లరేషన్‌కు తూట్లు పొడిచిన కపట కాంగ్రెస్.. అధికారం కోసం అందరికి రుణమాఫీ- అధికారం దక్కాక కొందరికే రుణమాఫీ.. నవ్విపోదురుగాక నాకేంటి సిగ్గు అన్నట్టు- పెట్టెలో ఓట్లు పడ్డాయ్- జేబులో నోట్లు పడ్డాయ్- ఢిల్లీకి మూటలు ముట్టాయ్ ఇక ఇచ్చిన వాగ్దానాలు ఉంటే ఎంత గంగలో కలిస్తే ఎంత అన్నట్లుంది కాంగ్రెస్ యవ్వారం.. రూ.2 లక్షల వరకు కుటుంబంతో సంబంధం లేకుండా రుణమాఫీ అని ప్రకటించారు.. ఇప్పుడు ఒక కుటుంబంలో ఒక్కరికే రుణమాఫీ అని చెబుతున్నారు... నాడు రూ. 2 లక్షలు దాటినా రుణమాఫీ అన్నారు.. ఇప్పుడేమో రూ. 2 లక్షల పైబడితే మాఫీ లేదంటున్నారు... నాడు ఓట్ల కోసం హామీలు .. నేడు ఎగవేత కోసం కొర్రీలు.."అంటూ కేటీఆర్ పేర్కొన్నారు.

కాగా నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గటం మాత్రమే కాదు.. ఆర్థికపరమైన అంశాల పరంగా, నిధుల కేటాయింపుల్లో కూడా తీవ్రమైన నష్టం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. నిధుల కేటాయింపుల్లో కూడా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దేశ జీడీపీకి 36 శాతం భాగస్వామ్యాన్ని అందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు శిక్షింపబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ చెన్నైలో జరిగిన జేఏసీ సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రప్రభుత్వ వివక్ష కొత్తేమీ కాదని, ఇటీవల ఈ వివక్ష, అన్యాయం మరింత పెరిగాయని తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ప్రారంభించిన బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులన్నీ ఉత్తరాదికే పరిమితమవ్వడం ఇందుకు ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. వివక్షను పెంచేలా కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకువస్తోందన్నారు. ఇప్పటికే అన్యాయానికి గురైన దక్షిణాది రాష్ట్రాలకు ఇది పుండు మీద కారం రుద్దటమేనన్నారు.

**సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం**

'దేశంలో ఏ రాష్ట్రమూ మరో రాష్ట్రం మీద ఆధిపత్యం చెలాయించే పరిస్థితి ఉండకూడదు. అదే సిసలైన ప్రజాస్వామ్య స్ఫూర్తి. ఇది కేవలం ఉత్తర దక్షిణ రాష్ట్రాల వ్యవహారం కాదు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, ప్రాంతాలకు నష్టం చేకూర్చే అంశం. కేవలం జనాభా ఆధారంగా సీట్లు పెరిగితే సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉంది. మనమంతా భారతీయులం. అయితే మనందరికీ ఆయా ప్రాంతాల అస్తిత్వం ఉంది. విభిన్న భాషలు, సాంస్కృతిక అస్తిత్వాలతో కూడిన ఒక సమైక్య దేశమే భారతదేశం అన్న విషయాన్ని మనం మర్చిపోకూడదు' అని కేటీఆర్ తెలిపారు. వెనుకబడిన రాష్ట్రాలకు కేంద్రం నిధులిచ్చే అంశాన్ని తాము వ్యతిరేకించడం లేదని, నిధుల కేటాయింపులో వివక్షను మాత్రమే వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు.

**నష్టంపై మాట్లాడకుంటే చరిత్ర క్షమించదు**

దేశాభివృద్ధి కోసం దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను పాటించాయని కేటీఆర్ గుర్తు చేశారు. ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం జనాభా నియంత్రణలో విఫలమయ్యాయని, అటువంటప్పుడు ఇప్పుడు డీలిమిటేషన్‌లో ఆ రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చటం ఏ విధంగా సరైందని ప్రశ్నించారు. దేశాన్ని వెనుకబాటుకు గురి చేసిన వారికి రివార్డు ఇవ్వడం లాంటిదే ఇదని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి, భారత్ సూపర్‌పవర్ కావాలంటే.. అభివృద్ధి సాధించిన రాష్ట్రాలను ప్రోత్సహించాలిగానీ శిక్షించటం కాదని హితవు పలికారు. పరిపాలనలో, ఆర్థికాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు దేశానికే ఆదర్శంగా ఉన్నప్పటికీ, తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మాట్లాడకుంటే చరిత్ర మనల్ని క్షమించదన్నారు.

**మందబలం ఆధారంగా ప్రజాస్వామ్యం నడవొద్దు**

భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, అటువంటి దేశంలో ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదని కేటీఆర్ పేర్కొన్నారు. మందబలం నియంతృత్వానికి దారి తీస్తుందన్నారు. మెజారిటీ, మందబలం ఎటువంటి నియంతృత్వాన్ని సృష్టిస్తాయో.. 14 ఏళ్ల స్వరాష్ట్ర సాధన ఉద్యమ కాలంలో తెలంగాణ ప్రజలు కళ్లారా చూశారన్నారు. ఢిల్లీలో వున్న మందబలంతో పాటు నాటి సమైక్య రాష్ట్రంలోని మెజారిటీ నాయకత్వంపైనా.. కేసీఆర్ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ ప్రజలు తమ చిరకాల స్వప్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు. తమిళనాడు ప్రజల నుంచి అనేక అంశాలను స్ఫూర్తిగా తీసుకుంటామని, అస్తిత్వం కోసం, హక్కుల కోసం కొట్లాడటంలో తమిళనాడు తమకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. తమ హక్కులు సాధించుకోవడానికి దేశంలోని రాష్ట్రాలకు.. తమిళనాడు ద్రవిడ ఉద్యమం ఒక దిక్సూచిలా పని చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.

## కరీంనగర్‌లో కేటీఆర్ కాన్వాయ్‌లో అపశృతి


బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కరీంనగర్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన కాన్వాయ్‌లో అపశృతి చోటుచేసుకుంది. విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ పద్మజను పార్టీ కార్యకర్త శ్రీకాంత్ బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె కాలు విరిగింది. వెంటనే పార్టీ శ్రేణులు ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేటీఆర్ ఆరా తీశారు. పద్మజకు వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు.

### నో ఏసీ క్యాంపెయిన్ పేరుతో క్యాబ్ డ్రైవర్లు
# నిరసనకు సిద్ధం

**హైదరాబాద్ 23 మార్చి (నవభూమి):** హైదరాబాద్‌లో సేవలు అందిస్తున్న ఓలా, ఉబర్, రాపిడో వంటి ప్రముఖ క్యాబ్ అగ్రిగేటర్లపై క్యాబ్ డ్రైవర్లు మరో నిరసనకు సిద్ధమయ్యారు. ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయానికి రైడ్స్ బైకాట్ చేసిన డ్రైవర్లు, ఇప్పుడు మార్చి 24 నుంచి "నో ఏసీ క్యాంపెయిన్" పేరిట ఎయిర్ కండిషన్డ్ రైడ్లను అందించబోమని వెల్లడించారు. ఈ అంశంపై తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ కీలక ప్రకటన చేసింది. క్యాబ్ అగ్రిగేటర్ల అన్యాయమైన ధరల విధానాన్ని నిలిపివేయాలని, ఇకపై తమకు న్యాయమైన ధరల విధానాన్ని అమలు చేయాలని డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు. క్యాబ్ అగ్రిగేటర్లు డిమాండ్ ప్రకారం, రోజువారీ భారం తట్టుకోడానికి ఖర్చుల్ని పెంచేస్తున్నారు. ఇందులో పెరిగిన ఇంధన ధరలు, డ్రైవర్ కమిషన్లు, ట్రాఫిక్‌లో ఎక్కువ సమయం సహా అనేక అంశాలు ఉంటాయన్నారు. కానీ తమకు అగ్రిగేటర్లు చెల్లించే విషయంలో మాత్రం అన్యాయం జరుగుతుందని డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో క్యాబ్ అగ్రిగేటర్లు ఎక్కువ కమిషన్ తీసుకొంటున్నారని, అది దాదాపు 30% వరకు ఉంటుందని అంటున్నారు. అలాగే, విమానాశ్రయాల్లో క్యాబ్ డ్రైవర్లు ఎక్కువ సమయం వేచి ఉండడం వల్ల వచ్చే లోటు, డ్రైవర్ల ఆదాయాన్ని తగ్గిస్తుందని గుర్తు చేశారు.

**ఈ కారణంగా ప్రయాణికులు**

ఈ ప్రకటన ప్రకారం 24 మార్చి నుంచి లోని క్యాబ్




డ్రైవర్లు.. కార్లలో ఏసీలను వేయడం మానేస్తారు. దీని కారణంగా ప్రయాణీకులు %ూజ% సేవలను పొందలేరు. ఈ నిర్ణయం ద్వారా డ్రైవర్లు తమ ఆర్థిక ఇబ్బందులను చెప్పడమే కాకుండా, తమ ఆదాయం పెరిగేలా సరైన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నారు.

**కొత్త ధరల డిమాండ్**

క్యాబ్ అగ్రిగేటర్ల ధరలు చాలా ఎక్కువగా పెరిగాయి. కానీ తమకు చెల్లించే వేతనాల విషయంలో మాత్రం అన్యాయం జరుగుతుందని డ్రైవర్లు అంటున్నారు. ఈ క్రమంలో TGPWU ఏప్రిల్ నుంచి కొత్త ధరలు అమలు చేయాలని కోరుతోంది. ఈ ధరల ప్రకారం, ఒక్క కిలోమీటరుకు రూ. 10 నుంచి రూ. 12 వరకు డ్రైవర్లు సంపాదిస్తారని, కానీ ఎయిర్ కండిషనర్ ఆన్ చేస్తే, కిలోమీటరుకు రూ.16-18 వరకు ఖర్చు అవుతుందని యూనియన్ తెలిపింది. క్యాబ్ అగ్రిగేటర్లు, ప్రీపెయిడ్ టాక్సీ ఛార్జీలే విధించబడినట్టు, తమ సేవలకు కూడా ఏకరీతి ఛార్జీలు అమలు చేయాలని కోరుతున్నారు.

# వాహనదారులకు అలర్ట్
# ఈ మార్గం గుండా వెళ్తే చుక్కలే

**హైదరాబాద్ 23 మార్చి (నవభూమి):** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) పండగ ప్రారంభమైంది. సినీ ప్రముఖుల హంగామా, హీరోహీరోయిన్ల డ్యాన్స్ ప్రదర్శనల తో క్రికెట్ స్టేడియాలు హోరెత్తిపోతున్నాయి సింగర్లు శ్రోతలను ఉర్రూతలూ గిస్తుంటే. క్రికెటర్లు భారీ షాట్‌లతో అభిమానులను కేరింతలు కొట్టిస్తున్నారు. అందుకు ఉదాహరణే శనివారం రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), కోల్‌కతా నైట్ రైడర్స్(కేకేఆర్) మధ్య జరిగిన మ్నెదటి మ్యాచ్. నేడు (ఆదివారం) రెండో మ్యాచ్ హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో మరికొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. ఇవాళ మధ్యాహ్నం 03:30 గంటలకు సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మేరకు ఇప్పటికే రెండు టీమ్‌ల క్రికెటర్లు హైదరాబాద్ నగరానికి చేరుకున్నారు. అయితే ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌తో హైదరాబాద్ నగర వాసులకు కొత్త కష్టాలు వచ్చిపడ్డాయి. ఉప్పల్, ఆ మార్గం గుండా వివిధ ప్రాంతాలకు వెళ్లే వారికి ట్రాఫిక్ కష్టాలు ఎదురుకాను న్నాయి. మ్యాచ్ ప్రారంభానికి ముందే అభిమానులు పెద్దఎత్తున స్టేడియం వద్దకు చేరుకోనున్నారు. దీంతో రద్దీ పెరిగిపోయి ఉప్పల్ సర్కిల్ దాటేందుకు గంటల కొద్దీ సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉద్యోగ, ఉపాధి రీత్యా ఉప్పల్‌కు చెందిన వారంతా వివిధ ప్రాంతాలకు వెళ్తుంటారు. ఈ క్రమంలో తిరిగి ఉప్పల్ మార్గం గుండా సాయంత్రం ఇంటికి వెళ్లాలంటే వారికి ప్రత్యక్ష నరకం కనిపించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎల్బీ నగర్-ఉప్పల్ మార్గం కిక్కిరిపోయే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. మరోవైపు యాదగిరి గుట్ట, వరంగల్‌కు వెళ్లే వారు సైతం ఉప్పల్ సర్కిల్ దాటాల్సి ఉంటుంది. దీంతో వారికీ ఇబ్బందులు ఎదురుకాను న్నాయి. అయితే ఉప్పల్‌కి వెళ్లేవారు ప్రధాన రహదారులు కాకుండా వివిధ మార్గాల గుండా వెళ్తే ట్రాఫిక్ కష్టాల బారిన పడకుండా ఉంటారు.

## తిరుమలగిరి రవి కాలనీ సమస్యలు పరిష్కరించాలి



**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి, మార్చి 23:** తిరుమలగిరి రవి కాలనీ ఫేస్ –2 ను అభివృద్ధి చేయాలనీ కోరుతు ఆదివారం కంటోన్మెంట్ బోర్డు ఏడో వార్డ్ మాజీ సభ్యుడు ప్యారా సాని శ్యామ్ కుమార్ అద్వర్యంలో కాలనీ కమిటీ సభ్యులు కంటోన్మెంట్ బోర్డు సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ ను బోయిన్ పల్లి లోని ఆమె నివాసం లో కలిసి విన్నవించారు... సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.. ఆమెను కలిసిన వారిలో రవి కాలనీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ రావు. కోశాధికారి శ్యామ్ కుమార్.. ఈ సి మెంబర్ చిన్న కృష్ణ లు ఉన్నారు

## శేరిలింగంపల్లి సమగ్ర అభివృద్దే ధ్యేయం

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- రూ.3.49 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 23:** రూ.3 కోట్ల 49 లక్షల 80 వేల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆదివారం శంకుస్థాపన చేశారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీసాయి నగర్, డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ, హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలలో రూ.1 కోటి 26 లక్షల 80 వేల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసిఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.

చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్, శాంతినగర్, కెఎస్ఆర్ ఎంక్లేవ్, వేముకుంట, సత్య ఎంక్లేవ్ కాలనీలో రూ.2 కోట్ల 5 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్లు మంజుల రఘునాథరెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తున్నమని చెప్పారు. మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని, సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలియచేసారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, పులిపాటి నాగరాజు, ఓ.వెంకటేశ్వర్లు, అక్బర్ ఖాన్, నరేందర్ బల్లా, పలువురు నాయకులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈసీఐఎల్ ప్రాంగణంలో వాకర్స్‌కు నడక దారి చూపిస్తా -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**కుషాయిగూడ, మార్చి 23,(నవభూమి న్యూస్):** ప్రభుత్వ రంగ సంస్థ ఈసీఐఎల్ ప్రాంగణంలో ఉదయం వేళల్లో వాకర్స్ నడక కోసం అనుమతించేలా చూస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఈసీఐఎల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ని సైనిక్ పురి లోని నివాసంలో కలుసుకొని తమ నడకదారికి పరిష్కారం చూపాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీఐఎల్ సంస్థ సిఎండి అనురాగ్ కుమార్ తో మాట్లాడి అవసరమైతే మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి సమస్యను మరోసారి తీసుకెళ్లి కనకదారికి అనుమతి లభించేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, నాయకులు నేమురి మహేష్ గౌడ్, గంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కాంగ్రెస్ నేతలకు పిలుపు
- బిజెపి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంటే కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ కోసం నడుము కట్టింది డా. కోట నీలిమ




**హైదరాబాద్ 23 మార్చి (నవభూమి):** స్థానిక ఎన్నికలలో విజయం సాధించాలంటే ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం నేటినుంచే పనిచేయాలని రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ దేశావ్యాప్తంగా పిలుపునిచ్చిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్" కార్యక్రమం లో భాగంగా ఆదివారం గాంధీ భవన్లో సికింద్రాబాద్ పరిధి లోని ఐదు నియోజకవర్గాల నాయకుల సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి డివిజన్ లోనూ స్థానిక నాయకులు పాదయాత్ర చేపట్టాలన్నారు. పూర్తి సంవత్సరం ఈ కార్యక్రమం చేయాలన్నారు. జనవరి 26, 2026 వరకు నిరంతరాయంగా ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా డా. కోట నీలిమ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు పెంచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. రాజ్యాంగానికి బీజేపీ తూట్లు పొడుస్తోందని అదే రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పాటుపడుతున్నదని అన్నారు. అనంతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి డివిజన్ లోనూ స్థానిక నాయకులు పాదయాత్ర చేపట్టాలన్నారు. పూర్తి సంవత్సరం ఈ కార్యక్రమం చేయాలన్నారు. జనవరి 26, 2026 వరకు నిరంతరాయంగా జరగాలన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న సికింద్రాబాద్ కాంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్ మాట్లాడుతూ.. ఈ కేంద్ర కార్యక్రమం లో భాగంగా త్వరలో తన నియోజకవర్గం లో పాదయాత్ర చేస్తానన్నారు

## వైభవంగా శ్రీ కోదండ రాముల వారి ఆలయం బ్రహ్మోత్సవాలు

**కూకట్ పల్లి, మార్చి 23, (నవభూమి ప్రతినిధి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ శిల్పా బృందావనం కాలనీ లోని శ్రీ కోదండ రాముల వారి ఆలయంలో బ్రహ్మోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, మాజీ కార్పొరేటర్ రంగా రావు, ఆలయ అధ్యక్షులు వెరపనేని సుబ్రమణ్యం, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు



## నేడు ఆశా వర్కర్స్ యూనియన్ చలో హైదరాబాద్

- అక్రమ అరెస్ట్‌తో ఆశలు పోరాటాల ఆపలేరు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం దొరల పాలన కొనసాగిస్తుంది
- ప్రభుత్వం ఆశాలకు పారితోషికాల స్థానంలో 26 వేల రూపాయలను కనీస వేతనంగా నిర్ణయించాలి!!
- ఆశాలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలి
- -కె. ఉన్ని కృష్ణ సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నేత



**కాప్రా,మార్చి23,(నవభూమి న్యూస్):** రేపు జరగబోయే ఆశ వర్కర్స్ యూనియన్ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విఫలం చేయడానికి రేవంత్ రెడ్డి పోలీసులు శనివారం ఉదయం నుంచి అరెస్తులు నిర్ణయించడంతో పోలీసులు ఆశలను అరెశచేస్తున్నారు. భేదిరిస్తున్నారు.. దీనికి నిరసనగా కుషాయిగూడాలో నిరసన కార్యక్రమంలో పాల్గొని కె. ఉన్ని కృష్ణ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించి కనీస వేతనం రూ.26,000/- నిర్ణయించాలని, ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, ఇ ఎస్ ఐ ,పి ఎఫ్ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎంత మొండిగా ఉంటే ఆశాలు అంతకన్నా మొండిగా వ్యవహరిస్తారని పోరాటం మరింత పెరుగుతుందని హెచ్చరించారు

# మహిళ కాంగ్రెస్ కమిటీ సభ్యుల నియామకం

## - శేరిలింగంపల్లి అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 23:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు సునీతా రావు పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భీంభరత్ ఆదేశాలతో శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం పలు డివిజన్లకు నూతన కమిటీలను వేశారు. కొండాపూర్ డివిజన్, శేరిలింగంపల్లి డివిజన్, మాదాపూర్ డివిజన్, హఫీజ్ పేట్ డివిజన్, బి బ్లాక్ కమిటీలకు నూతన సభ్యులను నియమించారు. రాష్ట్ర మహిళ కాంగ్రెస్ కార్యదర్శి రమాదేవి, శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శి భవాని, కార్యదర్శి జ్యోతి, ఎ-బ్లాక్ అధ్యక్షురాలు శ్రీదేవి, బి-బ్లాక్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కొండాపూర్ అధ్యక్షురాలు కావేటి లక్ష్మీ, శేరిలింగంపల్లి అధ్యక్షురాలు తన్వీర్, మాదాపూర్ అధ్యక్షురాలు ఉమా మినంపల్లి, హఫీజ్ పేట్ అధ్యక్షురాలు షబానాలతో కలిసి నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందచేశారు

# మహిళా దినోత్సవ వేడుకలు







**కుత్బుల్లాపూర్ - మర్చి23(నవభూమి ప్రతినిధి)** వైశ్య ఆఫీషల్స్ శ్రీ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలో ముఖ్య అతిధులుగా పాల్గొన నిజాంబాద్ ఎమ్మెల్యే శ్రీ ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ఈరోజు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంబాద్ ఎమ్మెల్యే శ్రీ ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు, కల్వకుర్తి సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పాల వెంకటేష్ గార్లుముఖ్య అతిధులుగా నిజాంపేట్ సప్తపది ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్య వైశ్య ఆఫీషల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో,ఆర్య వైశ్య ఆఫీషల్స్ ప్రొఫెషనల్స్ స్టేట్ ప్రెసిడెంట్ శిల్ప వందనపు, ప్రెసిడెంట్ శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్ట రవి, మేడ్చల్ జిల్లా వైశ్య మహిళా విభాగం ప్రెసిడెంట్ కవిత ,ఐవిఎఫ్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, స్టేట్ కమిటీ సభ్యులు, ఆర్య వైశ్య ఆఫీషల్స్ ప్రొఫెషనల్స్ సభ్యులు సౌమ్య, మౌనిక, సురేష్, వినయ్,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పథకాలు ప్రతి విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలి







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 23:** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని, ప్రతి కార్యక్రమాన్ని ప్రతి ఇంటింటికి చేర వెయ్యాలని మల్కాగిరి నియోజకవర్గం కార్యకర్త ల సమావేశంలో పిసిసి డెలిగేట్ సభ్యుడు ఆర్ చంద్రశేఖర్ చెప్పారు . ఆదివారం మైనాంపల్లి హనుమంత్ రావు మాల్కాజ్గిరి పార్లమెంట్ నియో జకవర్గం ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదే శాల ప్రకారం, మల్కాజ్గిరి నియోజకవర్గం క్యాంప్ ఆఫిస్ లొ 133 డివిజన్ మచ్చ బొల్లారం కార్యకర్యకర్తల సమావేశంలొ అనేక సమస్యలపై చర్చించి,6 సూత్రాల పథకం ఏ విధంగా అమలు జరుగుతుంది? ప్రతి ఇల్లు ఇల్లుకు, తిరిగి ప్రతి ఓట ర్ దగ్గర పోయి అడిగితెలుసు కోవాలి. రాబోయే ఎన్నికలల్లో ఏ విధ%శీ%గా పని చేయాలి. అని వచ్చి న పెద్దలు పిసిసి డెల్ గేట్ ఆర్. చంద్రశేఖర్, మల్కాజ్గిరి నియోజక వర్గం ఇంచార్జ్ తోట లక్ష్మి కాంత్ రెడ్డి, 133డివిజన్ కార్పొరేటర్, జీతేందర్ నాథ్, సర్కిల్ (ఏ బ్లాక్ ) అధ్యక్షులు,నిమ్మ అశోక్ రెడ్డి, కో -కన్వీనర్ సి.యల్.యాదగిరి, మహిళ సర్కిల్, అధ్యక్షులు వినా శ్ మేరీ,మల్కాజిగిరి (బి.బ్లాక్ ) అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, 133డివిజన్ కన్వీనర్ బి.సురేందర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళల నాయకులు, కార్య కర్తలందరు పాల్గొన్నారు. :-రాజ్ జీతేందర్ నాథ్ 133 డివిజన్కార్పొరేటర్మచ్చాబొల్లా రం

# మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పాదయాత్రతో పోరుబాట

## ■ లోతుకుంటలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం





**అల్వాల్, నవభూమి ప్రతినిధి ,మార్చి 23 :** సంవత్సర కాలంగా ప్రజలకు అందుబాటులో లేని గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేసీఆర్ ను పదవి నుంచి తొలగించి, గజ్వేల్ నియోజకవర్గం కు తిరిగి ఉపఎన్నికలు నిర్వహించాలని కోరుతూ గవర్నర్ కు మెమొరాండం ఇవ్వనున్నట్లు సిద్దిపేట డిసిసి ప్రెసిడెంట్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, స్టేట్ మహిళా యూత్ వైస్ ప్రెసిడెంట్ అంక్షారెడ్డి తెలిపారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరును ఎండగడుతూ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సిద్దిపేట కలెక్టరేట్ నుంచి రాజభవన్ కు చేపట్టిన పోరుబాట పాదయాత్ర అదివారం అల్వాల్ సర్కిల్ లోతుకుంటా చేరుకున్నారు. లోతుకుంట లోని చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి వారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూర వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంక్షారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు మాజీ సీఎం కేసీఆర్ అందుబాటులో ఉండటం లేదని, అసలు ఆయన ఉన్నారా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకులుగా శాసనసభలు ప్రశ్నించే వ్యక్తిగా మాజీ సీఎం కేసీఆర్ లేదని, ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ లక్ష్మి నర్సింలు గౌడ్, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు ఉన్నారు

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో

# ఓల్డ్ ఆల్వాల్ అర్జన బస్తీలో ఉచిత వైద్య శిబిరం







**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, మార్చ్ 23 :** హరిజన బస్తి,ఓల్డ్ అల్వాల్,శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ముందు అల్వాల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మరియు ఇండియాన్ రెడ్ క్రాస్ సోసైటి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచితం మెడికల్ క్యాంపుకు మంచి స్పందన లభించింది.. దాదాపు 50 మంది ప్రజలు బిపి,షుగర్,ఇతర రుగ్మతలు పరిరక్షించి ఉచితం ముందు గోళీలు ఇవ్వడం జరుగింది.. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యకిరణ్ పాల్గొని క్యాంపును ప్రారంభించారు డాక్టర్, ఇతర సిబ్బందికి, బస్తీ వాసులకు ధన్యవాదాలు తెలిపారు .. ఈకార్యక్రమంలో పాల్గొన్న సౌందరేశ్వరావు, రాజసింహ్మారేడ్డి, బిక్షపతి,పెద్ది రమేశ్, బ్రహ్మ చారి, నాగేశ్వరరావు, పెద్దన్న, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వారిచే 19వ ఉచిత మెడికల్ క్యాంపు హరి జన బస్తిలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ హాస్పిటల్ డాక్టర్ సిపాలి మహమ్మద్ అబ్దుల్ హాలీం అల్వాల్ సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ సౌందర్యేషన్, కేశవరావు రాజ సింహారెడ్డి నాగేశ్వరరావు సూర్య ప్రకాష్ రావు రెడ్డి రామచంద్రయ్య రమేష్ బిక్షపతి వెంకటనారాయణ జాజుల బాలయ్య సిపి శేఖర్ పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్- (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ లోని డబుల్ బెడ్ రూమ్ ల సముదాయంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ గారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు వారు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ మతాలకతీతంగా ఇతరులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం సోదరాభావాన్ని పెంచి లౌకిక విలువలను కాపాడుతాయని, ముస్లిం సోదరులు నెలరోజుల పాటు అత్యంత కఠిన నియమాలతో అల్లాను ప్రార్థిస్తారని, అల్లా దయతో ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.లి లిఅనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూరం తినిపించి ఉపవాసన్ని విరమింప చేశారు.లి లిఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నల్తురి కృష్ణ, సీనియర్ నాయకులు ఈ శ్రీనివాస్, మరియు ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు

## జియన్ ఫిట్నెస్ స్టూడియోను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - మార్చి 23:((నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని మహాదేవపురంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్. జియన్ ఫిట్నెస్ స్టూడియోను ప్రారంభించారు..అనంతరం ఫిట్నెస్ స్టూడియోలో జిమ్ పరికరాలను పరిశీలలించి..కేక్ కాట్ చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..- శారీరక వ్యాయామంతో మానసికక్మతులు దూరమవుతాయన్నారు. జిమ్ లకు వెళ్లడం వలన మానసిక, శారీరక ఒత్తిడిల నుండి ఉపశమనం కలుగుతుందన్నారు..ఈ కార్యక్రమంలో జియన్ ఫిట్నెస్ డైరెక్టర్స్ బండేల భాస్కర్, జగదీష్ కుమార్, బుచ్చిరెడ్డి, సాయి ప్రసాద్, బండి శ్రీనివాస్, మోటే శ్రీనివాస్,యాంసాగర్, గంగా రామ్, రవి గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

**జూలూరుపాడు,మార్చి 23 (నవభూమి ప్రతినిధి)**-:భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో వీరోచితంగా పోరాడి నూనూగు మీసాల నూతన యవ్వనంలో ఉరి కొయ్యనే ఉయ్యాల గా భావించి ప్రాణ త్యాగం చేసిన వీరుడు షహీద్ భగత్ సింగ్ అని ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు నాగుల్ మీరా కొనియాడారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## ■ సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు

**అల్వాల్, నవభూమి ప్రతినిధి , మార్చి 23:** మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీనియర్ జర్నలిస్ట్ లోతుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు అస శ్రీరాములు చెప్పారు. ఆదివారం లోతుకుంట అంబేద్కర్ విగ్రహం వద్ద 107 వారం జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొని విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు . ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ లో అంబేద్కర్ విగ్రహానికి గుర్తు తెలియని దుండగులు చెప్పుల దండ వేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు బీహార్ లోని బౌద్ధ గాయలు హిందూ మత ప్రచారకుల పూజారుల పెత్తనాన్ని తొలగించి బౌద్ధ గయని పూర్తిస్థాయిలో బౌద్ధులకు అప్పగించాలని నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి ఆయన మద్దతు పలికారు . కార్యక్రమంలో జ్ఞానమాల కమిటీ సభ్యులు పీఎం అనంత రాజ్, పురం కన్నయ్య లు పాల్గొన్నారు

**ఆనంద్ బాగ్ చౌరస్తాలో 184వ వారం జ్ఞానమాల**

అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌరస్తాలో ప్రభుత్వ భారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆదివారం 184వ వారం జ్ఞానమాల నిర్వహించారు కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది వెంకట్రావు , ప్రసాద్ రావు, కే రామ్మోహన్ , రాజయ్య, సద్గురు నాయక్, కే రవికుమార్, న్యాయవాది భాను ప్రకాష్ లు పాల్గొన్నారు

**యాప్రాల్ లో 65 వారం జ్ఞానమాల**

ఆదివారం యాప్రాల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 65 వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమము విజయవంతంగా కొనసాగింది

ఈ కార్యక్రమంలో సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల నర్సింగరావు స్టీరింగ్ కమిటీ చైర్మన్ ఎర్రోళ్ల పెంటయ్య కమిటీ సభ్యులు బుర్కా కృష్ణ ఎం యాదగిరి ఏపీ బాబు సంఘం అధ్యక్షులు చిర్రా మహేష్ కుమార్ సెక్రటరీ ప్రేమ్ కుమార్ ట్రెజరర్ కే బాలయ్య సభ్యులు సూర్య కుమార్ అబ్బో మాణిక్ రాజ్, రాచ రవి ఆకుల శివకుమార్ గాలం క్రిష్ణ కాపుక గోపాల్, ఎర్రోళ్ల మహేష్ కుమార్ చిర్ర బిక్షపతి రాచ రాము ఇంకా అధిక సంఖ్యలో మహిళా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతపు చేశారు. వారందరికీ సంఘం తరఫున ధన్యవాదములు తెలియజేస్తున్నామ అంబేద్కర్ ఆశయ సాధనలో యువతను భాగస్వాములు చేయాలి

**కౌకూర్‌లో 61వ వారం జ్ఞానమల**

ఆదివారం మచ్చ బొల్లారం133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 61వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సేవ్ కాన్స్టిట్యూషన్ సేవ్ ఇండియా కార్యక్రమం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీ ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళా నాయకురాలు శ్రీమతి జక్కుల భాగ్యవతి. హెచ్ మంగా. జి నాగమణి.లతో కూడి మహనీయులకు పూలు మాలంకరణ చేసారు. విశ్వ రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను కొనియాడుతూ. తల్లిదండ్రులు తమ పిల్లలను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొనేటట్టు. అంబేద్కర్ తన కుటుంబ త్యాగాల గురించి అంబేద్కర్ జీవిత చరిత్ర తమ పిల్లలు తెలుసుకునేటట్లు ప్రతి తల్లిదండ్రులు బాధ్యత వంచాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు.

సీనియర్ అంబేద్కర్ వాదులు జిపి శ్యామ్ రావు. డిఎం శ్యామ్ రావు. దళిత రత్నపోతరాజు శ్రీనివాస్. జేబీఎస్ ఉపాధ్యక్షులు గుమ్మడి బాల నరసింహ. కోశాధికారి మేకల రమేష్ బత్తుల దుర్గా దాస్. బి కే శర్మ. తుమ్మల నర్సింగరావు. మొదలగువారు పాల్గొని మహనీయులకు జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులర్పించారు.

**జ్ఞానమాల సమర్పించిన చింతల రాజేశ్వర్ కన్నయ్య**

మల్కాజ్గిరి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే

జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా విజయవంతంగా 11వ వారం చింతల్ బస్తీ, మల్కాజిగిరి లో నిర్వహించారు. ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ పితామహుడు, బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి జ్ఞానమాల సమర్పించిన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ









కార్యక్రమంలో సంఘం నాయకులు ఉపేందర్, లక్ష్మీ ఆనంద్,కుమారస్వామి,నర్సింగ్ రావు, నీలం సతీష్,సందిగారి నర్సింగ్,మనోహర్, ఇస్మాయిల్,మేకల నరసింగరావు, గణేష్, రాజు, వెంకటేష్, జయరామ్, బాబు,సందీప్, మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం వర్ధిల్లాలి..

**తార్నాక చింతల్ బస్తీలో 195వ వారం జ్ఞానములు**

తార్నాక చింతల్ బస్తీలో గల ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చింతల్ బస్తి స్థానికులు బస్తీ పెద్దలు కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి ప్రతి ఆదివారం విజ్ఞాన పూల మాల వేస్తూ నివాళు లర్పించడం ఇది 195వ వారం ఎం రాజయ్య గూడ నర్సింగ్ రావు ఎండి అప్సర్ బై నర్సింగ్ రావు మల్లేష్ లు పాల్గొన్నారు.









## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, -మార్చి23: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని రోడమేస్త్రి నగర్ లో షేక్ నయాబ్ రసూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతరోడమేస్త్రి నగర్ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం ప్రజలు ఉపవాసాలు ఉంటూ అల్లా ఆశీస్సులు పొందుతారని కొనియాడారుఅల్లా అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు,తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ నయాబ్ రసూల్,ఖాదర్, జమీల్, మహమ్మద్ అఫ్రోజ్, సాజిద్, ముబాబషీర్, ఖదీర్, బాబ్బ,ఆజార్,ముస్లిం సోదరులు, కాలానివాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## మాతృభూమి బానిస సంకెళ్లను తెంచిన గొప్ప విప్లవ కారుడు భగత్ సింగ్

### టీపివైఎఫ్ ముఖ్య సలహాదారులు జగన్



**కూకట్‌పల్లి, మార్చి 23, (నవభూమి ప్రతినిధి) :** మాతృ భూమీ బానిస సంకెళ్లను తెంచిన గొప్పా విప్లవ కారుడు భగత్ సింగ్ అని టీ పి వై ఎఫ్ ముఖ్య సలహాదారులు జగన్ అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖాదేవ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ (టీ పి వై ఎఫ్) అధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖాదేవ్ వర్ధంతి వేడుకలు బాలానగర్ మెయిన్ రోడ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీ పి వై ఎఫ్ ముఖ్య సలహాదారులు జగన్ అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నగేష్ సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ భారతీయ స్వేచ్ఛ కోసం భారతదేశ బానిస సంకెళ్ల విముక్తి కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా 23 ఏళ్లకే ప్రాణాలు వదిలిన విప్లవ సూర్యులు, స్వాతంత్ర సమరయోధులు అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖాదేవ్ వారసత్వాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో (టి పి వై ఎఫ్) సభ్యులు. శ్రీహరి, విక్రమ్, శ్రీమన్, లక్ష్మణ్, బన్నీ, చందు, సుధాకర్, మల్లేష్,శ్రీకాంత్, సైదులు, అనిల్, మహేష్, రాజు, సంజయ్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంత వాతావరణంలో టోర్నమెంటు నిర్వహించుకోవాలి

**ఏన్కూరు, నవభూమి, మార్చి 23:** యువకులంతా క్రికెట్ టోర్నమెంటును ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మాజీ ఎంపీపీ ఆర్ఎం వరలక్ష్మి కోరారు. కొమరం భీం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాలనీ నాచారంలో జరుగుతున్న ఐదు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ఆదివారం ఆమె ప్రారంభించారు

## మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటికలో లాన్స్ నాయక్ రామ్ చందర్ సమాధిని కాపాడండి






**అల్వాల్, నవభూమి ప్రతినిధి , మార్చి 23 :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటికలో ఉన్న లాన్స్ నాయక్ రామచంద్ర సమాధిని కాపాడాలని కుటుంబ సభ్యులు మాజీ మిలిటరీ ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఈ మేరకు కార్గిల్ యుద్ధంలో మృతి చెందిన యువకుడు కంటోన్మెంట్ బొల్లారం నివాసి లాన్స్ నాయక్ ఎం వై రామచంద్ర సమాధిని సందర్శించి పూలమాలతో నివాళి అర్పించారు. బొల్లారం నివాసి అయిన రాంచందర్ మిలిటరీ ప్రాంతం కావడంతో మిలిటరీలో చేరాలని ఆసక్తి పెంచుకొని 1994లో యుక్త వయసులో మిలిటరీలో చేరారు. 1999లో కార్గిల్ యుద్ధంలో ఆయన అమరుడైనాడు. 20 అక్టోబర్ 1999 న మృతి చెందడంతో ఆయన పార్థివ దేహాన్ని అధికార లాంఛనాలతో మచ్చ బొల్లారం లోని హిందూ స్మశాన వాటికలో సమాధి చేశారు . ఇటీవల కాలంలో హిందూ స్మశాన వాటిక మచ్చ బొల్లారంలో కబ్జా కు గురికావడంతో రామ్ చందర్ సమాధి కూడా తొలగిస్తారని రామచంద్రమ్ కుటుంబసభ్యులు బావ మర్ది కే పి శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు . మాజీ సైనికులతో కలిసి ఆయన మచ్చ బొల్లారంలోని సమాధిని సందర్శించారు . ఎన్నో ఆశలతో మిలటరీలో చేరిన రామ్ చందర్ కొంతకాలానికి అమరుడు కావడం పట్ల తమ కుటుంబం ఎంతో నష్టపోయిందని చెప్పారు . ఆయన సమాధి ఉన్న ప్రాంతంలో ఆక్రమణకు గురవుతుందని దీన్ని ప్రభుత్వమే రక్షించాలని ఆయన కోరారు

## ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాల ఏర్పాటు

■ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్







**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 23:** ఎండాకాలం నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం శ్రీ గణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాడ్ బండ్ క్రాస్ రోడ్ లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. మానవసేవే మాధవ సేవ అని ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్ని కులాలు, మతాల కన్నా మానవత్వం గొప్పదని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ప్రతి ఏడాది వేసవికాలంలో ప్రజల సౌకర్యార్థం శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గం నలుమూలలా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ అని అందులో భాగంగా నే ఏడాది కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . కంటోన్మెంటులోని ఇతర కాంగ్రెస్ నాయకులంతా తమ తమ వార్డుల్లో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాలు ఏర్పాటు చేస్తుండడం సంతోషకరమన్నారు. కంటోన్మెంట్ అభివృద్ధికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంది అందులో భాగంగా 9.4 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసిందని, వాటికి అదనంగా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మరో 5 కోట్ల రూపాయల నిధులు కేటాయించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అన్నారు. అలాగే ప్రభుత్వం తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నియోజకవర్గంలోని నిరుద్యోగులు అంతా ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నగరిగారి ప్రీతంకు దళిత నాయకుల శుభాకాంక్షలు

**శామీర్‌పేట, మార్చి 23 (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ నగరిగారి ప్రీతంకు దళిత నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రీతం పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బి.ఎన్.రామ్ మోహన్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, శామీర్‌పేట మండలానికి చెందిన ఎం.వరుణ్ కుమార్, బి యశోధర్, హరికృష్ణ, శ్రేయోభిలాషులు, అభిమానులు ఆయనను కలిసి శాలువాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# 2004-05 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం





**శామీర్‌పేట, మార్చి 23 (నవభూమి ప్రతినిధి) :** అలనాటి చిలిపి ఆటలు, పాటలు గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఒక చోట చేరి సందడి చేశారు. ఈ అపూర్వ సమ్మేళనానికి తూ%శీ%కుంట పరిధి లోని సమ్మర్ గ్రీన్ రిసార్ట్ వేదిక అయింది. శామీర్‌పేట మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 2004–05 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు నాడు పాఠాలు బోధించిన అధ్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు అంతా కలిసి ఉపాధ్యాయులను పూలమాలలు, జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. భావి తరాల భవిష్యత్ కోసం బాటలు వేస్తూ ఎంతో మందిని ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించిన అధ్యాపక బృందాన్ని గౌరవించి ఘన సన్మానం చేశారు. ఉపాధ్యాయులు తమకు పాఠాలు బోధించి, వారు చూపిన బాటలో పయనించి తాము ఇప్పుడు ఈ స్థితిలో ఉన్నామని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక గొప్ప స్థానంలో చూడాలన్నదే అటు తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయుల కల అని వారన్నారు. అయితే వారి బంగారు భవిష్యత్తును తీర్చి దిద్దడం కోసం ఒక్కోసారి ఉపాధ్యాయులు కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఆనాటి అధ్యాపకులు తమ మనసులోని మాటలను విద్యార్థులకు వివరించారు. అయితే ప్రస్తుతం విద్యార్థులందరినీ చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని పలువురు సంతోషం వ్యక్తంచేశారు. కాగా ప్రతి సంవత్సరం కూడా ఏదో ఒక సందర్భంలో కలుసుకోవాలని పూర్వ విద్యార్థులంత కూడా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాధోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, ప్రసన్న లక్ష్మి, ప్రసన్న దేవి, లాలయ్య, సత్యనారాయణ, మల్లేష్, ఉదయ్ కుమార్, విజయలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్ మార్చి 23 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం– జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుం డే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అదేవిధంగా శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి అభిషేకము లు నిర్వహించారు. మరియు అన్నప్రా శనలు వాహన పూజలు తలనీలాలు అమ్మవారికి ఒడి బియ్యం చీరలు కనుములు తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదములనుస్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థానం సిబ్బంది, పర్యవేక్షించారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు. ఈనెల 28 న ఆలయంలో రుద్ర హెూమం మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 28న శుక్రవారం రుద్ర హెూమం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం1:00 గంటల వరకు స్వామి వారి కళ్యాణం ఆలయ ఆవరణంలో యాగశాల లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ రుద్ర హెూమం లో పాల్గొను భక్తులు ముందుగా రూ1,516 రుసుము చెల్లించి గోత్ర నామములు నమోదు చేసుకొని హెూమంలో పాల్గొనాలని అన్నారు. పాల్గొనే దంపతుల కు శేష వస్త్ర ప్రసాదము అందచేయనున్నారు. ప్రత్యక్షంగా పాల్గొనలేని భక్తుల పే ర సంకల్పం చేసి హెూమం నిర్వహించనున్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 6303408458 వారిని సంప్రదించగలరు.

# కార్యకర్తలు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

■ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్





**కూకట్‌పల్లి, మార్చి 23, (నవభూమి ప్రతినిధి) :** ప్రభుత్వానికి ప్రజలకు పార్టీ కార్యకర్తలు అనుసంధాన కర్తలుగా ఉండి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ కులగణన 6 గ్యారంటీల అమలును సమర్థంగా అమలు చేస్తున్నందుకు కృతజ్ఞతగా ఆదివారం నియోజకవర్గ పరిధిలోని మూసాపేట, బేగంపేటలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఆయనతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడిన హామీలను అమలు చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. 30 ఏళ్ల పోరాటానికి ఫలితంగా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేయగలిగిందన్నారు. పాలనలో దేశానికి తెలంగాణ ఆదర్శవంతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున రేవంత్ రెడ్డి జిందాబాద్ బండి రమేష్ నాయకత్వం వర్ధిల్లాలి కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారుఅంతకు ముందు మూసాపేట్ లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిదేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమాలలో ధోబి ఘాట్ వద్ద జరిగిన బోనాలకు ఓకే అదిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 23 ఏళ్ల వయసులోనే ఊరి కొయ్యను ముద్దాడిన వీరుడు భగత్ సింగ్

■ కూకట్‌పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్




**కూకట్‌పల్లి, మార్చి 23, (నవభూమి ప్రతినిధి) :** 23 ఏళ్ల వయసులోనే ఊరి కొయ్యను ముద్దాడిన వీరుడు భగత్ సింగ్ అని కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం కేపీహెచ్ బీకాలనీ 5వ ఫేజ్ లో గల జనసేన పార్టీ కార్యాలయంలో భగత్సింగ్ చిత్ర పటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేశారన్నారు. హుస్సేన్ వాలా జైల్లో 23 ఏళ్లు గల భగత్ సింగ్ ని, సుఖదేవ్ రాజ్ గురువులను ఇదే రోజున రాత్రి 7:30 గంటలకు ఉరితీసారని, వారు భారతదేశం కోసం ప్రాణం త్యాగం చేసిన యువకులని కొనియాడారు. బ్రిటిష్ పాలకులు మనుషులను చంపగలిగారు కానీ వారి ఆదర్శాలు కాదని అన్నారు. ప్రస్తుతం యువత చెడు వ్యసనాలు అలవాటు చేసుకోకుండా దేశభక్తితో ఉండాలన్నారు. భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శ దేశంగా ఉండాలంటే యువతే దేశానికి వెన్నుముకై నిలవాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కూడా కోరుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన నాయకులు వేముల మహేష్, కొల్లా శంకర్ ,కలిగినీడీ ప్రసాద్, కొల్లా హనుమంతరావు, విశ్వేశ్వరరావు, సూర్య, క్రాంతి శేఖర్, నాగేశ్వరరావు, చిన్నం దేవ సహాయం, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక ఘట్టం

■ బడుగు బలహీన వర్గాలను ఆదుకునేది కాంగ్రెస్ పార్టీయే

■ బిజెపి, బీఆర్ఎస్ పార్టీ లు తోడు దొంగలు

■ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, కూకట్పల్లి ఇన్చార్జి బండి రమేష్ పాల్గొన్నారు






**కూకట్‌పల్లి, మార్చి 23, నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ చరిత్రలో సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర తిరగ రాశి అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదింపచేశారని మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. ఆదివారం కే బి హెచ్ పి కాలనీలో రాష్ట్ర అసెంబ్లీలో బీసీ ఎస్సీ బిల్లుల ఆమోదాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి సంజీవరావు, కొమ్ము బాబు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశ పెట్టి ఆమోదింప చేయడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. బలహీన వర్గాలను ఆదుకునేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు సీఎం రేవంత్ రెడ్డి కి కూకట్పల్లి నియోజకవర్గం తరఫున వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీ, టిఆర్ఎస్ పార్టీ రెండు తోడు దొంగలని కలసి పనిచేసే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఓబీసీ సెల్ కన్వీనర్ తూము వినయ్ కుమార్, తూము మనోజ్ కుమార్, సాధు ప్రతాపరెడ్డి, గూడెపు నాగరాజు, జి.వి.ఆర్, హౌసీతోచర్, తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, పుష్ప రెడ్డి, పనింద్ర, ప్రకాష్, సంతోష్, శంకర్, శివ చౌదరి, పొడుగు అప్పారావు, బండి సుధా, పొన్నం రజిత, మారుతి, జోజమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు